క్లుప్తంగా

పోలోమోన్ ఎంఎన్‌సీ కార్యాలయం ప్రారంభం



తెనాలిఅర్బన్: ప్రకాశం రోడ్డులోని లక్ష్మీడీలక్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సోలోమోన్ ఇంటర్నేషనల్ ఎంఎన్‌సీ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాలు వెళ్లాలి అనుకునే వారికి అవసరమైన ప్రాసెసింగ్‌ను చేసేందుకు సోలోమోన్ ఇంటర్నేషనల్ ఎంఎన్‌సీ కార్యాలయం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ వ్యవస్థాపకులు, ప్రవాస భారతీయులు పాల్ సోలోమోన్, ఆపరేషన్ మేనేజర్ సొపాటి జీవన్‌బాబు, బ్రాంచి మేనేజర్ కంభం శివనాయుడు, చీఫ్ మేనేజర్ అత్తోట హేమలత, పాల్గొన్నారు.

బైబిల్ థియాలజీ సర్టిఫికెట్లు ప్రదానం



తెనాలిఅర్బన్: జీసెస్ సేవ్స్ సంస్థ ఆధ్వర్యంలో బ్యాచలర్ ఆఫ్ థియాలజీకల్ పూర్తిచేసిన వారికి శనివారం తెనాలిలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పల్లెకొండ రవి, సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రభుదాసు పాల్గొన్నారు.

కొలకలూరు పీహెచ్‌సీ సందర్శన



తెనాలిటౌన్: రూరల్ మండలం కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు శనివారం సందర్శించారు. వైద్యశాలలో రికార్డు రిజిస్ట్రార్‌లను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓపీ, ఎఫ్ఆర్ఎస్, ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావుకు సూచించారు. అనంతరం నందివెలుగు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని డాక్టర్ శ్రావణ్‌బాబు సందర్శించారు. కంటివెలుగు కార్యక్రమం జరిగిన విధానం గురించి పరిశీలించారు. రోగులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శుక్లముల ఆపరేషన్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

ఆలయాలపై సీఎం నిర్ణయం చారిత్రాత్మకం



తెనాలి: రూ.5 లక్షలలోపు ఆదాయం కలిగిన దేవాలయాల నిర్వహణ బాధ్యతను ధర్మకర్తలు, అర్చకులకు అప్పగించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని ఆపన్న ప్రదీపనా బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమ శర్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాచీన ఆలయ వ్యవస్థను, ఆలయాలను నమ్ముకున్న అర్చక కుటుంబాలను ఆదుకొని, ఆదరణ చూపిన ఘనత రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఉన్న పాలకుల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఆదరణకు నోచుకోని ఆలయాలకు గతంలో దూపదీప నైవేద్యాలకు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిధులను కేటాయించి అర్చకులకు సాయం చేశారని, తాజాగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ఆలయ అర్చక వ్యవస్థకు రక్షణ చేకూర్చారని తెలిపారు.

అవకతవకలకు పాల్పడిన వ్యక్తిపై కేసు

గుంటూరు ఈస్ట్: అకౌంట్స్‌లో అవకతవకలకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదైంది. అరండల్‌పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మలబార్ గోల్డ్‌షోరూమ్‌లో సీనియర్ అకౌంటెంట్ షేక్ సలీముద్దీన్ షోరూమ్‌కు సంబంధించిన డూప్లికేట్ స్టాంప్ తయారు చేసి లెక్కల్లో అవకతవకలకు పాల్పడ్డాడు. ఇటీవల షోరూమ్ ఆడిట్ విభాగం తనిఖీల్లో ఈవిషయం గుర్తించారు. సలీముద్దీన్‌పై షోరూమ్ మేనేజర్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

గుంటూరు ఈస్ట్: రెండు వేర్వేరు ఘటనల్లో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుఫాన్‌నగర్ 2వలైనులో రేషన్ బి య్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచా రం పోలీసులు శనివారం దాడిచేశారు. తిరుమలశెట్టి రవికుమార్, తిరుమల, తిరుమలశెట్టి రవి, అనిల్‌లపై కేసు నమోదు చేశారు. 1770 కిలోల రేషన్ బియ్యం స్వా. దీనం చేసుకున్నారు.

డాక్టర్ వైఎస్సార్ చిరస్మరణీయుడు

- చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్
- ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి



డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్

తెనాలి: దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సువర్ణ పరిపాలన అందిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్ అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన 'నవరత్నాలు'తో రాష్ట్రంలోని లక్షలాది పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తూ, వారి జీవన ప్రమాణాలను పెంచారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి బాటలోనే తెనాలిలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నాయకత్వంలో ఎలాంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. కొండవీటి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక రణరంగచౌక్‌లోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి చైర్‌పర్సన్ ఖలేదా నసీమ్ పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన సేవలను స్మరించుకున్నారు. డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎందరో పేద విద్యార్థుల ఉన్నత చదువులకు తోడ్పడిందని మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం మరెందరో పేదలకు కార్పొరేట్ వైద్యసౌకర్యాన్ని అందించినట్టు పార్టీ నేతలు దేసు శ్రీనివాసరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు గుర్తుచేశారు. కౌన్సిలర్లు పేరం సంజీవరెడ్డి, తాడిబోయిన రామయ్య, ఆవుల కోటయ్య, షేక్ దుబాయ్‌బాబు, గొడవర్తి సాయిహరేరామ్, షేక్ నూర్ ఇస్మాయిల్, దాసరి వీరవసంతరావు, కో–ఆప్షన్ సభ్యుడు బచ్చనబోయిన శ్రీనివాసరావు, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మన్నవ ప్రభాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాళి శేషాచలం, కొల్లా గురునాధ గుప్త, కాకి దేవసహాయం, మట్లపూడి రాజేశ్వరరావు, కోలా వాసు, రావి రాంబాబు, కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కొండవీటి సేవాసమితి నాయకులు పేరం సంజీవరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉడుముల చిన్న బాలకోటిరెడ్డి, ఉయ్యూరు సంజీవరెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, కామిరెడ్డి చిన్నారెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఆహ్వానితులకు అల్పాహారం పంపిణీ చేశారు.

రజక చెరువు ఐలమ్మ పార్కు వద్ద...

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని స్థానిక రజకపేటలోని రజక చెరువు ఐలమ్మ పార్కులో ఘనంగా నిర్వహించారు. 38వ వార్డు కౌన్సిలరు వీర్లపాటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కేక్‌ను కట్ చేశారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీను, కఠెవరపు చినవెంకటరమణ, ఎస్ఆర్‌కే శర్మ, షేక్ కాలేషా, షేక్ మీరావలి, మునిపల్లి వంశీ, ముత్యాల పాండురంగారావు, మల్లంపల్లి భీష్మపాములు, మునిపల్లి శివ పార్వతి, పొనుగుపాటి లక్ష్మి పాల్గొన్నారు.

మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

తెనాలిటౌన్: రూరల్ మండల గ్రామాల్లో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గుడివాడలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ అకాల మరణం రాష్ట్రానికి తీరని లోటన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ పరిపాలన, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కన్వీనర్ బురదగుంట రమేష్, సిహెచ్.గోపి, మత్తై ధనకిషోర్, దేశబోయిన గోపిరాజు, శివరామబ్రహ్మం, నాని, మోషే, సతీష్, మత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

- కఠెవరంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేశారు. టపాసులు కాల్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గంపల శివనాగేశ్వరరావు, ఆళ్ల మస్తానమ్మ, ఎంపీటీసీ సభ్యులు మైలా భానుప్రసాద్, మాజీ ఎంపీటీసీ సంకురు బుజ్జిబాబు, పార్టీ గ్రామ కన్వీనర్ తమ్మా శివారెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, మంచాల శ్రీను, షేక్ ఆదాం షఫీ, శ్రీనివాస్‌రెడ్డి, తుల్లిమల్లి సువర్ణబాబు, షేక్ బుజ్జి, పూసపాటి సురేష్ పాల్గొన్నారు.
- మారీసుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నూరు శశిధర్, మండల పార్టీ అధ్యక్షుడు కె.బుల్లయ్య, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.

కొల్లిపర మండలంలో..

కొల్లిపర: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అత్తోట, చివలూరు, తూములూరు, కొల్లిపర, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. కొల్లిపరలో వైఎస్సార్ సీపీ మండల కార్యాలయం వద్ద పార్టీ గ్రామ అధ్యక్షులు భీమవరపు శివకోటిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, సర్పంచి పిల్లి రాధిక, ఉప సర్పంచి అవుతు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, పార్టీ మహిళా అధ్యక్షురాలు చిలువూరి ఝాన్సీ, తెనాలిమార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ జొన్నల శివారెడ్డి, వంగా బూషిరెడ్డి, కళ్ల వీరారెడ్డి, నెర్లకుటుంబరెడ్డి,పిల్లి గంగాధర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూములూరులో పార్టీ సీనియర్ నాయకుడు ఈమని హరికోటిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచిబాణవత్ అరుణాబాయి, పార్టీ గ్రామ కన్వీనర్ బద్దిగం శ్రీనివాసరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షుడు ఉయ్యూరు ఉమామహేశ్వరెడ్డి, మర్రెడ్డి సాంబిరెడ్డి, ఎంపీటీసీ అవుతు బసవపున్నారెడ్డి , ఆరుమళ్ల శివారెడ్డి తదితరులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్నంగిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మునికోటిపురం సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సర్పంచి వేమూరి దీనమ్మ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు.



గుడివాడలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



కఠెవరంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచి శివనాగేశ్వరరావు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న డాక్టర్ సాంబశివుడు తదితరులు



కొల్లిపరలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

వృద్ధులకు అల్పాహారం అందజేత

తెనాలిటౌన్: నాజర్‌పేటలోని మన ఇల్లు వృద్ధాశ్రమంలో శ్రీ ఆంజనేయం ధ్యానయోగ మండలి వ్యవస్థాపకులు కిషోర్ గురూజీ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులకు అల్పాహారం అందజేశారు. సీనియర్ యోగ సభ్యులు పురుషోత్తమ కృష్ణ, చెంచయ్య స్వాముల సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముంతా శ్రీనివాసరావు, తాడికొండ శ్రీనివాసరావు, కూరపాటి నాగరాజు, పురుషోత్తమ కృష్ణ, చెంచయ్య, నాగేశ్వరరావు, రాంబాబు, సుబ్బారావు, కోమల మాతాజీ పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



తెనాలిటౌన్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ మండలం కొలకలూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడు, ఎనిమిది తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. పొగాకుకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ సుబ్బారావు, ఆరోగ్య సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, ఏఎన్ఎం గజలక్ష్మి, ఉపాధ్యాయులు బి.శోభ, ఎం.అన్నారావు, టి.శ్రీనివాసరావు, ఎం.మారుతీ కిరణ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టమోటా, పచ్చి మిర్చి ధరలను నియంత్రించాలి

తెనాలిఅర్బన్: టమోటా, పచ్చిమిర్చి ధరలను నియంత్రించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు కోరారు. సీపీఐ ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లోని రైతుబజార్ వద్ద శనివారం కొద్దిసేపు నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, సీపీఐ కొల్లిపర మండల కార్యదర్శి తుంగా బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ నాయకులు చెన్నూరి సాయి, పల్నాటి నాగరాజు, రాజేష్, కుంభా రవితేజ, సీపీఐ నాయకులు కోలా శేఖర్, ప్రదీప్, పవన్, యశ్వంత్, కల్యాణ్ పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

కిలోన్నర గంజాయి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు పక్కన సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు

తెనాలిరూరల్: పట్టణంలోని ముత్తెంశెట్టిపాలెం కబేళా వంతెన సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో వన్ టౌన్ సీఐ కె.చంద్రశేఖర్ శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో సిబ్బందితో కలసి ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను డీఎస్పీ బి.జనార్ధనావు వెల్లడించారు. చినరావూరుకు చెందిన శెట్టి సందీప్ చంద్రరాజ్ అలియాస్ బాబు, రామలింగేశ్వరపేట గౌడ కాలనీకి చెందిన నుసుము గోపికృష్ణ చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించేందుకు గాను గంజాయి అమ్మకాలు ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి గంజాయి తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతూ జల్సాలు చేసుకుంటున్నారు. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి కబేళా వంతెన వద్ద అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.75 వేలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసిన సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, ఏఎస్ఐ కె.రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ కె.బాబూరావు, సిబ్బంది షరీఫ్, శ్రీనివాసరావులను డీఎస్పీ అభినందించారు.

ఆరోగ్యశ్రీని బలోపేతం చేద్దాం



ఈహెచ్ఎస్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ శనివారం ఓపీ వైద్య విభాగంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రధాన ద్వారం వద్ద ఉండాల్సిన ఆరోగ్య మిత్ర కౌంటర్ లేకపోవడాన్ని గమనించారు. వెంటనే ఆరోగ్య మిత్ర కౌంటర్‌ను తీసుకుని రావాలని ఆదేశించడంతో సిబ్బంది కౌంటర్‌ను తీసుకుని వచ్చి అక్కడ ఏర్పాటు చేశారు. ఆ కౌంటర్ కు ఒక కంప్యూటర్, ఇద్దరు ఆరోగ్య మిత్రలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఆరోగ్యశ్రీ సేవల గురించి రోగులకు వివరించడానికి మైక్‌ను కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ పెన్షన్ దారులకు జీజీహెచ్‌లో ఈహెచ్ఎస్ సౌకర్యం లేదన్న ఆరోపణలు వస్తున్నాయని దానివల్ల ఆసుపత్రికి చెడ్డపేరు వస్తుందన్నారు. వెంటనే ఈహెచ్ఎస్ సౌకార్యాన్ని ఏర్పాటు చేసి పెన్షన్ దారులకు వైద్య సేవలను అందించాలన్నారు. ఆరోగ్య శ్రీ పథకం గురించి రోగులకు వివరించేందుకు కరపత్రికలను అందుబాటులో ఉంచాలని చెప్పారు.

మెడికల్ స్టోర్స్ తనిఖీ..

డాక్టర్ కిరణ్‌కుమార్ మెడికల్ స్టోర్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం నెఫ్రాలజీ వైద్య విభాగాన్ని తనిఖీ చేశారు. ఓపీలో మౌలిక వసతులు కల్పించేందుకు రెండు నెలల క్రితం నగదు ఇచ్చినా, పని చేయక పోవడంపై సూపరింటెండెంట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయంత్రం లోపు వసతులు కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. జీజీహెచ్‌లో మహాప్రస్థానం వాహనాల పనితీరును ఆయన పరిశీలించారు. ఆసుపత్రికి కేటాయించిన ఏడు మహాప్రస్థాన వాహనాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు.

డెప్యూటీ సూపరింటెండెంట్‌ల నియామకం

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో డెప్యూటీ సూపరింటెండెంట్‌లుగా నలుగురు వైద్యులను నియమిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జీజీహెచ్ ఈఎన్‌టీ విభాగాధిపతి డాక్టర్ వి.సుధీర్‌బాబు, ఆప్తమాలజీ ప్రొఫెసర్ డాక్టర్ వి.విజయలక్ష్మి, డీవీఎల్ డిపార్టుమెంట్ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎస్.ఎస్.శ్రీనివాస్ ప్రసాద్, జనరల్ సర్జరీ అసోసియేషన్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.గోవిందనాయక్‌లను డెప్యూటీ సూపరింటెండెంట్‌లుగా నియమించారు. డాక్టర్ శ్రీనివాసప్రసాద్ శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

మహిళను దూషించిన వ్యక్తిపై కేసు

గుంటూరు ఈస్ట్: మహిళను ఫోన్‌లో దూషించిన వ్యక్తిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిరంగిపురంకు చెందిన గుంటి ప్రకాష్ మద్యం మత్తులో గుంటూరులోని శివనాగరాజుకాలనీకి చెందిన ఓ మహిళకు ఫోన్ చేసి అసభ్యపదజాలంతో దూషించి, చంపుతానని బెదిరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు చానల్‌ను పొడిగించండి

జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్

గుంటూరు వెస్ట్: రైతుల అభివృద్ధి కోసం గుంటూరు చానల్ పొడిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జనసేన నాయకుడు నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత 11 రోజుల నుంచి స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేస్తున్న నల్లమడ ప్రాంత రైతుల పోరాట కమిటీకి సంఘీభావంగా శనివారం శిబిరాన్ని మనోహర్ సందర్శించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తే అసంఖ్యాక రైతులు లాభపడతారన్నారు. తొలిదశలో రూ.113 కోట్లు విడుదల చేస్తే భూ సేకరణ జరుగుతుందన్నారు. సమావేశంలో రాజధాని రైతు సంఘం నాయకుడు అనుమోలు గాంధీ, డాక్టర్ కొల్లి రాజమోహన్ రావు, జనసేన నాయకుడు కళ్యాణం శ్రీనివాసరావు (కేకే), ఆచార్య వేణుగోపాలరావు పాల్గొన్నారు.

అంబటి ఆశయాలను కొనసాగిస్తాం

సంస్మరణ సభలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు

గుంటూరు మెడికల్: జర్నలిస్టుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసి హక్కుల సాధనే తన లక్ష్యంగా చేసుకుని అందరికీ ఆదర్శప్రాయుడైన అంబటి ఆంజనేయులు ఆశయ సాధన కోసం పనిచేస్తామని ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా నాయకులు పేర్కొన్నారు. శనివారం గుంటూరులోని ఎస్‌హెచ్ఓ కార్యాలయంలో అంబటి సంస్మరణ సభ జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యూనియన్ నేతలు మాట్లాడుతూ ఆదర్శ జర్నలిస్టుగా అంబటి జీవన ప్రయాణం కొనసాగించారన్నారు. యూనియన్ ఉద్యమాలలో కీలకపాత్ర పోషించి అనేక ఉద్యమ పోరాటాలకు ఊపిరి పోసిన అంబటి జర్నలిస్టు హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

20న ఉచిత నేత్ర వైద్యశిబిరం



నూతన పాలకవర్గ సభ్యులకు సత్కారం

తెనాలి: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు శనివారం నిర్వహించిన క్లబ్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 20న తెనాలిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ నూతన అధ్యక్షుడు పావులూరి రాంబాబు తెలిపారు. జయప్రకాష్ నగర్‌లోని రోటరీ కార్యాలయంలో క్లబ్ నూతన పాలకవర్గం నేతలు, సభ్యులతో సమావేశమయ్యారు. పర్యావరణం, విద్య, వైద్యం తదితర అంశాల్లో సేవాకార్యక్రమాల నిర్వహణపై చర్చించుకున్నారు. ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరైన గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ రోటరీ క్లబ్ కార్యక్రమాలను తనవంతు సహాయసహకారాలను అందిస్తానని చెప్పారు. రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ కోశాధికారిగా ఎన్నికై న రోటరీ సభ్యుడు ఈదర వెంకట పూర్ణచంద్‌ను వీరవల్లి మురళి, కనగాల నాగభూషణం, సలాం ఘనంగా సత్కరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు, కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, కోశాధికారి కేఎల్ జగదీశ్వరాంబ, పూర్వ అధ్యక్షుడు జెట్టి శివరామకృష్ణప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణను సభ్యులు సత్కరించారు. చేతన్, ప్రవీణ్, డాక్టర్ కె.శరత్‌రాజ్, ఉదయ్, సభ్యులు నరేష్‌కుమార్ జైన్, గుమ్మడి ప్రసాద్, ఈదర శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీధర్, ఆలపాటి కిరణ్, బి.వెంకటేశ్వరరావు, కె.రామరాజు, ఎం.అర్జునరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'బాబూజీ'కి హరియాణా గవర్నర్ అభినందన



దత్తాత్రేయతో బాబూజి పాత్రధారి మిలటరీ ప్రసాద్, దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి: నిర్మాణంలో ఉన్న మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్ చిత్రం ×బాబూజీ×లో టైటిల్ పాత్రధారి, తెనాలికి చెందిన నటుడు మిలటరీ ప్రసాద్‌ను హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. హైదరాబాద్‌లో శనివారం ఉదయం మిలటరీ ప్రసాద్, చిత్ర దర్శకుడు దిలీప్‌రాజా కలిశారు. సినిమా విశేషాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్న గవర్నర్ దత్తాత్రేయ, బాబూజి పాత్రధారి ఆహార్యాన్ని మెచ్చుకున్నారు. వాస్తవికతకు ప్రాధాన్యతనిస్తూ రాజీపడకుండా సినిమాను తీయాల్సిందిగా సూచించినట్లు దిలీప్‌రాజా చెప్పారు. 2024, జనవరి 9న బాబూజి సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళీ భాషల్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సినిమా నిర్మాణ బాధ్యతలను విజయ్‌చంద్ర బోనెల పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

ఆత్మహత్యల నిర్మూలనకు కృషి అభినందనీయం

వీసీ ఆచార్య పి.రాజశేఖర్

ఏఎన్‌యూ: ఆత్మహత్యల నిర్మూలనకు కృషి చేస్తూ యువత, విద్యార్థులలో మానసిక స్థైర్యాన్ని కల్పించడం అభినందనీయమని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైకాలజీ విభాగం, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (ఎస్ఈఐఎఫ్) సంయుక్తంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసంగిస్తూ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ఏఎన్‌యూలో శిక్షణా సదస్సు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ ప్రసంగిస్తూ యూనివర్సిటీ సైకాలజీ విభాగం ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్ఈఐఎఫ్ చైర్మెన్ డాక్టర్ ఈదా శామ్యూల్ రెడ్డి ప్రసంగిస్తూ తెలుగు రాష్ట్రాల నుంచి 150 మందికిపైగా సైకాలజిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. యూనివర్సిటీ సైకాలజీ విభాగాధిపతి డాక్టర్ బి.నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ వసంతరావు, సైకాలజీ రంగ నిపుణులు డా.చంద్రిక, డా.బి.ప్రసాద్ బాబు, డా.జి రాజేశ్వరరావు, డా.బి.కృష్ణ భరత్ పాల్గొన్నారు.